www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

గురువారం
05-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 75

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 10

## పేదింటి సాయి జాతీయ క్రీడాకారుడు

- నిరుపేద కుటుంబం నుంచి జాతీయ స్థాయి క్రికెటర్ వరకు
- పోలీస్ విధుల్లోనూ, క్రీడా రంగంలోనూ మెరుస్తున్న సాయి
- జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సన్మానం,నగదు ప్రోత్సాహకం

3





# మట్టి మాఫియా బరితెగింపు!

## మెదక్ జిల్లాలో జోరుగా అక్రమ రవాణా


విధ్వంసం అవుతున్న చెరువులు, కుంటలు, కాలువలు
మామూళ్ల మత్తులో అధికారగణం
కలెక్టర్ చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్



మెదక్ జిల్లాలో మట్టి మాఫియా బరితెగించి పెట్రేగిపోతుంది. అక్రమ మట్టి దందా జోరుగా సాగుతున్న సంబంధిత అధికార యంత్రం పట్టించుకోవడం లేదు. రాత్రి పగలు తేడా లేకుండా లారీలు, టిప్పర్లలో జోరుగా మట్టిని నింపి వెంచర్లలోకి తరలిస్తున్నారు. పల్లెల్లో రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయంటే అక్రమ మట్టి రవాణా ఏ మేరకు జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. జిల్లాలో కొండలు, గుట్టలు, చెరువులు, కాలువలు అసైన్డ్ భూములు అనే తేడా లేకుండా తవ్వుతూ మట్టి రవాణాలను చేపడుతూ లక్షల రూపాయలు జేబులు నింపుకుంటున్నారు. మైనింగ్ రెవెన్యూ పోలీస్ ఇరిగేషన్ అధికారులు మామూళ్ల మత్తులో పడి మట్టి మాఫియా పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. మెదక్ జిల్లాలోని మెదక్, హవేలి ఘనపూర్, మనోహరాబాద్, వెల్దుర్తి,మాసాయి పేట్, తూప్రాన్, రామాయంపేట మండలాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా జోరుగా మట్టి రవాణా చేస్తున్నారు. జిల్లా ల కలెక్టర్ స్పందించి మట్టి మాఫియా ను ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోని అక్రమ మట్టి దందా ను అదుపుచేయాలనీ ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)

4









## ఆత్మ..పరమాత్మ

- దత్తగిరి పీఠాధిపతులు
- ఆకట్టుకున్న బుర్రకథ
- బర్దిపూర్ చేరుకున్న రథయాత్ర

2

ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపుల్లో

## జాప్యం చేయొద్దు

- మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్

3

# హోలీ.. రంగేళీ

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేడుకలు
- ఊరూవాడా సంబరాలు చేసుకున్న ప్రజలు
- చిన్నారులు, యువకుల కేరింతలు
- ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకొని రంగులు చల్లుకున్న యువతీయువకులు

లోపలి పేజీల్లో..








మెదక్, సిరి న్యూస్: డ్యాన్సులు, కేరింతలు, ఆనందోత్సవాల నడుమ సిటీలో పలు ప్రాంతాల్లో బుధవారం హోలీ సంబరాలను నిర్వహించుకున్నారు. ఉత్సాహంగా, సందడి చేస్తూ ఒకరికొకరు రంగులు పూసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ వేడుకలను ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఊరూ వాడా, చిన్నా, పెద్దా తేడా లేకుండా కులమతాలకతీతంగా వేడుకలు జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు, అధికారులు, వ్యాపారస్థులు, ప్రజలు ముఖ్యంగా యువకులు, చిన్నారులు సందడి చేశారు. బృందాలుగా ఏర్పడి కేరింతలు కొడుతూ, బైకులపై తిరుగుతూ స్నేహితులకు, తెలిసినవారికి రంగులు పులిమి ఆనందించారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

- రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య
- ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల సహకారంతో పట్టణ సమగ్రాభివృద్ధి
- ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దడమే లక్ష్యం
- మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం





**రామాయంపేట, మార్చి 4 (సిరి న్యూస్):** గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా నెరవేరుస్తామని, మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావుల సంపూర్ణ సహకారంతో రామాయంపేట పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో మున్నూరు కాపు సంఘం (బేడ 4) ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ పాలకవర్గానికి ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడు దేమే యాదగిరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ లావణ్యతో పాటు కౌన్సిలర్లందరినీ సంఘం ప్రతినిధులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

అనంతరం చైర్‌పర్సన్ లావణ్య మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావు లేదని, అన్ని పార్టీల నాయకులు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రామాయంపేటను జిల్లాలోనే ఒక ఆదర్శ మున్సిపాలిటీగా నిలబెట్టాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## ప్రభుత్వ సహకారంతో నిధుల వెల్లువ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకువస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. గతంలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడంతో పాటు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. మైనంపల్లి కుటుంబం అందిస్తున్న అండదండలతో పట్టణ రూపురేఖలు మారుస్తామని ఆమె పునరుద్ఘాటించారు. అధ్యక్షత వహించిన దేమే యాదగిరి మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ పాలకవర్గానికి సన్మాన కార్యక్రమం తెలిపారు, అభివృద్ధిని పట్టణం చాలా వెనకబడిపోయిందని ఇప్పటికైనా నూతన పాలక మండలి సభ్యులు రామాయంపేటను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు దేవుని రంజిత్, కోక్కు ప్రవీణ్ కుమార్, బైరం స్వప్న, మద్దెల మాధవి రమేష్, చౌదరి చరిత, గజవాడ నాగరాజు, జంగంపల్లి శివ శంకర్ గౌడ్, డాకి శ్యామల స్వామి, పుట్టి సందీప్, రామాయంపేట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాపు యాదగిరి, స్థానిక మున్నూరు కాపు సంఘం (బేడ 4)అధ్యక్షుడు బీర రామచంద్రం, ప్రధాన కార్యదర్శి బీర కిషన్, ఉపాధ్యక్షుడు కరలా వెంకటేశం, సహాయ కార్యదర్శి లాల నాగరాజు, బీర రాము తో పాటు మున్నూరు కాపు సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

---





# ఆత్మ..పరమాత్మ

- దత్తగిరి పీఠాధిపతులు
- -ఆకట్టుకున్న బుర్రకథ
- -బర్దిపూర్ చేరుకున్న రథయాత్ర

ఝరాసంగం, మార్చ్ 4{సిరిన్యూస్}ప్రతి జీవిలో దైవత్వం నిండి ఉందని, మనిషి తనలోని ఆత్మస్వరూపాన్ని తెలుసుకున్నప్పుడు, తనలోనే ఉన్న పరమాత్మను దర్శించినట్టే అవుతుందని. బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, మహా మండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి, ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహారాజ్ తెలిపారు. దేవుడు ఎక్కడో దూరంలో కాకుండా, ప్రతి హృదయంలో నివసిస్తున్నాడనే భావనే "జీవుడే దేవుడు" అనే సత్యాన్ని ప్రతి మనిషి గ్రహించాలన్నారు. శ్రీ దత్తగిరి మహారాజ్ వారి 47వ వార్షిక అమర తిథి సందర్భంగా చేపట్టిన పాదయాత్ర-పల్లకి సేవ రథయాత్ర మంగళ వారం రాత్రి జహీరాబాద్ కైలాసగిరి ఆలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా శివాలయములో భక్తులకు ప్రవచనామృతాన్ని పీఠాధిపతులు అందించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా గురువారం జగద్గురులు శ్రీ ఆదిశంకరాచార్య ప్రతిష్ఠాపనకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని సూచించారు.. భక్తులకు ప్రముఖ వ్యాపారవేత్త, ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం, అల్లాడి నరసింహులు, నామ రవి కిరణ్ తదితరులు పట్టణానికి ప్రవేశించే ముందు పీఠాధిపతులకు, భక్తులకు ఘనంగా స్వాగతం పలికారు. రాత్రి శివాలయంలో అల్లాడి వీరేశం భక్తులు స్వామివారి పాదుకులకు మహా రుద్రాభిషేకం నిర్వహించారు. వైదిక పాఠశాల విద్యార్థులు నిర్వహించిన దత్తగిరి మహారాజ్ బుర్రకథ పలువురిని ఆకట్టుకుంది. బుధవారం ఉదయం 6:00 గంటలకు పాదయాత్ర జహీరాబాద్ నుంచి బయలుదేరి దత్తగిరి కాలనీ, అల్లిపూర్, రంజుల్, మహీంద్రా కాలనీ, పస్తాపూర్, కృష్ణపూర్, మచ్నూర్ గ్రామాల మీదుగా బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో పూజ శ్రీ నందిని గిరి మాత, విశ్వగిరి మహారాజ్, సర్పంచ్ రాజు, కొండాపూర్ రాజు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.




# పేదింటి 'సాయి' జాతీయ క్రీడాకారుడు

- నిరుపేద కుటుంబం నుంచి జాతీయ స్థాయి క్రికెటర్ వరకు
- పోలీస్ విధుల్లోనూ, క్రీడా రంగంలోనూ మెరుస్తున్న సాయి
- జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సన్మానం,నగదు ప్రోత్సాహకం

**మెదక్, మార్చి04(సిరిన్యూస్)** జాతీయ స్థాయి క్రికెట్ క్రీడాకారుడైన కానిస్టేబుల్ సాయి కుమార్‌ను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. క్రీడా రంగంలో ఆయన సాధించిన విజయాలను గుర్తించి అభినందించారు. తిరుపతిలో ఇటీవల నిర్వహించిన సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్‌లో సాయి అద్భుత ప్రదర్శనతో జట్టును సెమీ ఫైనల్ వరకు చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే ఎలైట్ క్రికెట్ ప్రీమియర్ లీగ్‌లో తెలంగాణ పోలీస్ క్రికెట్ జట్టు విజేతగా నిలవడంలోనూ ఆయన ప్రధాన పాత్ర పోషించారు. ఈ విజయాలతో జిల్లా పోలీస్ శాఖకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చారని ఎస్పీ ప్రశంసించారు. విధి నిర్వహణతో పాటు క్రీడా రంగంలోనూ రాణిస్తూ యువ పోలీస్ సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తున్న సాయి, నిరుపేద విద్యార్థులకు ఉద్యోగ మార్గదర్శకత్వం అందిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలేందర్, ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, సీసీ రాజేందర్ తదితరులు అభినందించారు.





## ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపుల్లో

# జాప్యం చేయొద్దు

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ ప్రతినిధి, మార్చి04(సిరి న్యూస్)** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల బిల్లు చెల్లింపుల్లో జాప్యం చేయొద్దని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.బుధవారం కౌడిపల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆమె పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సురక్షితమైన, శాశ్వత నివాస గృహాలు అందించడం లక్ష్యమని తెలిపారు.నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టంగా ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు రూ 111 కోట్లు చెల్లింపులు చేయడం జరిగిందన్నారు.ప్రతివారం బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు. వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన నిర్మించుకోవాలని ఆమె సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, వారికి ఎలాంటి సమస్యలు ఉన్నాయో తెలుసుకున్నారు. నిర్మాణ సామగ్రి సరఫరా, బిల్లుల చెల్లింపులు, సాంకేతిక సిబ్బంది పర్యవేక్షణ వంటి అంశాలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీఓ లతో పాటు ఆయా ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.






# మట్టి మాఫియా బరితెగింపు!

## మెదక్ జిల్లాలో జోరుగా అక్రమ రవాణా






### విధ్వంసం అవుతున్న చెరువులు, కుంటలు, కాలువలు
### మామూళ్ల మత్తులో అధికారగణం..
### కలెక్టర్ చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

**మెదక్ ప్రతినిధి, మార్చి04(సిరి న్యూస్)** మెదక్ జిల్లాలో మట్టి మాఫియా బరితెగించి పెట్రేగిపోతుంది.అక్రమ మట్టి దందా జోరుగా సాగుతున్న సంబంధిత అధికార యంత్రం పట్టించుకోవడం లేదు. రాత్రి పగలు తేడా లేకుండా లారీలు, టిప్పర్లలో జోరుగా మట్టిని నింపి వెంచర్లలోకి తరలిస్తున్నారు. పల్లెల్లో రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయంటే అక్రమ మట్టి రవాణా ఏ మేరకు జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. జిల్లాలో కొండలు, గుట్టలు, చెరువులు, కాలువలు అసైన్డ్ భూములు అనే తేడా లేకుండా తవ్వుతూ మట్టి రవాణాలను చేపడుతూ లక్షల రూపాయలు జేబులు నింపుకుంటున్నారు.మైనింగ్ రెవెన్యూ పోలీస్ ఇరిగేషన్ అధికారులు మామూళ్ల మత్తులో పడి మట్టి మాఫియా పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. మెదక్ జిల్లాలోని మెదక్, హవేలి ఘనపూర్, మనోహరాబాద్, వెల్దుర్తి,మాసాయిపేట్, తూప్రాన్, రామాయంపేట మండలాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా జోరుగా మట్టి రవాణా చేస్తున్నారు.జిల్లా ల కలెక్టర్ స్పందించి మట్టి మాఫియా ను ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోని అక్రమ మట్టి దందా ను అదుపుచేయాలనీ ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి .

మెదక్ జిల్లాలో అక్రమ మట్టి రవాణా జోరుగా సాగుతోంది. అక్రమార్కులు మూడు టిప్పర్లు ఆరు లారీలుగా తమ దందా ను యదేచ్ఛగా సాగుస్తున్నారు. జిల్లాలోని ఆయా మండలాల్లో రాత్రి పగలు తేడా లేకుండా మట్టిని తరలిస్తు అక్రమార్కులు లక్షల రూపాయలు గడిస్తున్నారు.ప్రభుత్వ భూముల్లోంచి మట్టి రవాణా సాగుతున్న మైనింగ్, పోలీస్ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహారిస్తున్నారు. ఎక్కడ మట్టి కనిపించినా జేసిబి లు, హిటాచిలతో మట్టిని తోడేస్తున్నారు. ఫలితంగా జిల్లాలో అనేక చోట్లా చెరువులు, గుట్టలు, కుంటలు లూటి అవుతున్నాయి.అయినప్పటికీ సంబంధిత అధికారులు చూసి చూడనట్లు ఉండటం పట్ల విమర్శలు వెలువెత్తుతున్నాయి.మట్టి వ్యాపారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో ఒప్పందం కుదుర్చుకొని నిత్యం వందలాది వాహనాల్లో మట్టిని రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా జిల్లాలో మట్టి రవాణా కోకొల్లలుగా సాగుతోంది. అయినా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు.ప్రదానంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున వెంచర్లు వెలుస్తున్నాయి. వీటిలో దర్జాగా మట్టిని నింపుతున్నారు.మరివైపునర్సాపూర్, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీ లు, ప్రధాన పట్టణాల్లోను, గ్రామీణ ప్రాంతాల్లోను వెంచర్లు వెలుస్తున్నాయి.వీటిలోకి పెద్ద ఎత్తున మట్టి తరలిస్తున్న అధికారులు కిమ్మనకుండా ఉండటం గమనార్హం.మట్టి తరలింపు సందర్బంగా కరెంట్ స్తంభాలను టిప్పర్ వాహనాలు వైర్లు తెగిపడుతున్నాయని, దింతో కరెంట్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. మెదక్ పట్టణ శివారులో వెలిసే వెంచర్లకు మట్టిని జోరుగా తరలిస్తున్నారు.మనోహరాబాద్ మండలం మనోహరాబాద్, కూచారం, కొండాపూర్, కళ్ళకల్ గ్రామాల్లో మట్టిదందా జోరుగా సాగుతోంది. తూప్రాన్ మున్సిపాలిటీతో పాటు మండలం లోని పలుగ్రామాల్లో మట్టి దందా జోరుగా సాగుతోంది. స్థానికంగా వెలిసే వెంచర్లలోకి రాత్రి పగలు అనే తేడా లేకుండా మట్టి దందా సాగిస్తున్నారు. వెల్దుర్తి మండలంలోనూ మట్టి దందా జోరుగా సాగిస్తున్నారు. మసాయిపేట మండలంలో వ్యవసాయ భూమిలోంచి అనుమతులు లేకుండా రైతులకు నయానో భయానో ఇచ్చి లక్షల రూపాయలు దండుకుంటున్నారు.నర్సాపూర్, శివ్వంపేట,రామాయంపేట, నిజంపేట మండలాల్లోనూ జోరుగా అక్రమ మట్టిదందా సాగుతోంది.



## నిబంధనలకు పాతర

మట్టి తవ్వకాలు చేపట్టాలన్న దాని అవసరం ఉన్నా తోలుతా మైనింగ్ శాఖకు అనుమతి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి.వారు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పంపుతారు. తర్వాత మైనింగ్, రెవెన్యూ శాఖలు సంయుక్త సర్వేలు జరుపుతారు.అనంతరం తవ్వకాల ప్రణాళిక, పర్యావరణ, సిఎఫ్ఓ, సిఎఫ్ఈ వంటి అనుమతులు పొందాల్సివుంటుంది.ఇవన్నీ పర్మిషన్లు వచ్చాక తగినంత ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.ఆ తర్వాత జిల్లా మైనింగ్ అధికారి మట్టి తవ్వకాలకు అనుమతిస్తారు.జిల్లాలో మాత్రం ఇందుకు విరుద్దంగా మట్టి దందా సాగుతోంది.ఎవరైనా పిర్యాదులు చేస్తే హడావుడి చేస్తున్న అధికారులు ఆ తర్వాత మిన్నకుండిపోవడంతో మట్టి దందా చేస్తున్న వారికి వరంగా మారుతోంది.జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మట్టిదందా సాగుతున్న పట్టించుకునేవారు కరువైయ్యారు. మట్టి దందాను అరికట్టాలని ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## పైసలిస్తే తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత

పైసలిస్తే చాలు తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత అనే అనే చందంగా తయారైంది మైనింగ్ శాఖ తీరు. జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి దందా సాగుతున్న సంబంధిత అధికారి సీటు లోంచి కూడా లెవ్వరనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా ఆవిర్భావం నుంచి ఇక్కడే ఉండటంతో ఆ అధికారికి మట్టి, ఇసుక, కంకర, ఇటుక దందా చేసే వ్యాపారాలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉండటంతోనే వారివైపు కన్నెత్తి చూడరనే ఆరోపణలు సదరు అధికారిపై ఉన్నాయి. వివరణ కోసం మైనింగ్ శాఖ జిల్లా కార్యాలయానికి లేళ్తే దోరకరు. సిబ్బంది కి అడిగితె సార్ ఫీల్డ్ టూర్ లో ఉన్నారంటూ నిర్లక్ష్యపు సమాధానం చెబుతుంటారు. ఫోన్ చేసే ఎప్పుడూ ఫోన్ ఎత్తరు. సదరు జిల్లా అధికారికి నెల నెల అక్రమ మట్టి, ఇసుక, ఇటుక కంకర దందా లు చేసే వారి నుంచి మామూళ్లు వస్తాయానే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మరోవైపు డబ్బులకు కక్కుర్తి పడి రెవెన్యూ అధికారులు సైతం తమకేమి పట్టనట్లు వ్యవహారిస్తున్నారు.పిర్యాదు చేస్తే విచారించి చర్యలు తీసుకుంటామని చెప్పి చేతులెత్తేస్తున్నారు. ఇరిగేషన్ అధికారుల పరిస్థితి అంతే కాసులిస్తే చెరువులను మాయం చేసిన అడగరు అని పలువురు విమర్శిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా నిత్యం వందలాది వాహనాల్లో మొతాదు కు మించి మట్టి తరలిస్తున్న ఆర్టిఏ, పోలీసు అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహారిస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ మట్టి దందా కు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోని మట్టి దందా ను అదుపు చేయాలనీ స్థానికులు కోరుతున్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే



**హత్నూర, మార్చి 04,(సిరి న్యూస్)** రంజాన్ మాసం ఉపవాస దీక్ష ఇఫ్తార్ విందు హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామం స్థానిక సర్పంచ్ వావిలాల సంగీత నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో జామియా మస్జిద్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి పాల్గొన్నారు.ఆమె ముస్లిం సోదరులతో కలిసి ఫలహారాలతో ఉపవాస దీక్షను విరమింప చేశారు. అనంతరం వారితో కలిసి దువా ప్రార్ధనలు చేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ఈ ఇఫ్తార్ విందు సోదర భావాన్ని పెంపొందిస్తదని తెలిపారు. మస్జిద్ మైనార్టీ సభ్యులు ఎమ్మెల్యే సునీత రెడ్డి , సర్పంచ్ భర్త నర్సింలు గారికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ శేఖర్ గౌడ్, శివ శంకర్ రావ్, బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకుడు రామచంద్రారెడ్డి, సత్యం గౌడ్, మాయిని శ్రీకాంత్, కిషన్ గౌడ్, మధు, ఇబ్రహీం అలీ, సాజిద్ అలీ, అజ్మత్ అలీ, వహీద్ ఖాన్, షాకీర్ హుస్సేన్, జావిద్ అలీ, హాశం అలీ తదితరులు పాల్గొన్నారు.

## జన గణన శిక్షణకు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్ ప్రతినిధి, మార్చి04(సిరి న్యూస్ )** జన గణన శిక్షణ కు జిల్లా సైన్స్ అధికారి చిలుముల రాజిరెడ్డి ఎంపికైనట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ ను ఆమె ఛాంబర్ లో సైన్స్ అధికారి రాజిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి రేపటి నుండి హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో కొనసాగే జన గణన శిక్షణకు హాజరై తర్ఫీదు పొందుతారన్నారు. జిల్లాలో రాబోయే వేసవి లో మొదటి దశ లోజరిగే ఇండ్ల గణనను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఆయన కృషి చేస్తారని తెలిపారు.

### నార్సింగి ఇన్‌చార్జి ఎంపీడీఓగా

## చిన్నారెడ్డి బాధ్యతల స్వీకరణ



**నార్సింగి, మార్చి 4 (సిరి న్యూస్ ) :** నార్సింగి ఇంచార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) గా చేగుంట మండల ఎంపీడీఓ చిన్నా రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ట్రైనింగ్ అనంతరం తొలి పోస్టింగ్ గా ఇక్కడ విధులు నిర్వర్తించిన వంగా ప్రీతీ రెడ్డి మనోహరాబాద్ కు బదిలీపై వెళ్లగా, పై అధికారుల ఆదేశాల మేరకు చిన్నా రెడ్డి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇంచార్జి ఎంపీడీఓ గా బాధ్యతలు చేపట్టిన చిన్నా రెడ్డి కి కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిన్నా రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. అలాగే మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. గతంలో కూడా నార్సింగి మండలానికి ఇంచార్జి ఎంపీడీఓ గా పనిచేసిన అనుభవం ఉన్నందున మండల పరిస్థితుల పై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, మండల ప్రజలు, కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సహకారం అందించాలని కోరారు.



## రామచంద్రారెడ్డి నగర్‌లో రంగుల


# హరివిల్లుగా హోలీ సంబరాలు



**రామచంద్రపురం(సిరి న్యూస్ 04):** రంగుల పండుగ హోలీ సందర్భంగా రామచంద్రపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో ఆనందోత్సాహాల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీ నూతన అధ్యక్షులు వెన్నవరం మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ముఖ్య అతిథిగా పాల్గొని కాలనీవాసులతో కలిసి హోలీ సంబరాల్లో భాగమయ్యారు.ఈ సందర్భంగా బూరుగడ్డ పుష్పనగేష్ మాట్లాడుతూ హోలీ పండుగ సామరస్యానికి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో భేదాభిప్రాయాలను పక్కన బెట్టి అందరూ కలిసికట్టుగా సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. యువత, మహిళలు, చిన్నారులతో కలిసి రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. డీజే పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ విందులతో వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. కాలనీ నివాసులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రామచంద్రారెడ్డి నగర్ మొత్తం రంగుల మయంగా మారి పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.



# రామాయంపేట మున్సిపల్ కమిషనర్ గా శ్రావణ్



▪ మర్యాదపూర్వకంగా
**కలెక్టర్ ను కలిసిన కమిషనర్**

**రామాయంపేట, మార్చి 4 (సిరి న్యూస్..)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ కమిషనర్ గా బి శ్రావణ్ బుధవారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు.. ఇటీవల గ్రూప్ 1 లో ఉద్యోగం సాధించిన శ్రావణ్ మొట్టమొదటిసారిగా మున్సిపల్ కమిషనర్ గా ప్రభుత్వం నియమించడంతో పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో విధులు నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ దేవేందర్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా, శ్రావణ్ కు పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు.. ఈ సందర్భంగా ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ..ప్రజలు ప్రజా ప్రతినిధుల సహకారంతో రామాయంపేట మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. పదవి బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ కు కౌన్సిలర్ లు అభినందించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన కమిషనర్ శ్రావణ్ మర్యాదపూర్వకంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ ను అదనపు కలెక్టర్ నగేష్ ను కలిశారు. ఈయన వెంట మేనేజర్ రఘువరన్ కూడా ఉన్నారు.

విశ్వగురు శ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ

## మహారాజ్ 82వ జన్మదినోత్సవ వేడుకలు



**శివంపేట మార్చి 4 ( సిరి న్యూస్)** మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రం గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది, శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ విశ్వ యోగి విశ్వంజీ మహారాజ్ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, స్వామీజీ పాదుకాభిషేకం, అష్టోత్తర అర్చనలు, ప్రత్యేక హారతులు నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమానికి భక్త జనులందరూ హాజరై స్వామీజీ ఆశీస్సులు పొంది ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించావుతుందని అన్నారు. అనంతరం. అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని జిన్నార పెద్దగోని శివకుమార్ గౌడ్ తెలిపారు

# పటాన్ చెరు లో ఘనంగా హోలీ వేడుకలు

• హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు , మార్చి 4, (సిరి న్యూస్):** హోలీ పర్వదినం పురస్కరించుకొని పటాన్ చెరు లో నిర్వహించిన హోలీ వేడుకల్లో శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. బీరంగూడకు చెందిన కుమవత్ మార్వాడి సమాజం ఆధ్వర్యంలోని బృందం ఎమ్మెల్యే జీఎంఆర్ ను కలిసి తమ సాంప్రదాయ పద్ధతిలో హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ హోలీ పండుగ మనందరి జీవితాలలో ఐక్యత, ప్రేమ, ఆనందం నింపాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

**కృషి డిఫెన్స్ కాలని లో**

పట్టణ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలని లో బుధవారం నాడు హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు అమరేందర్, మాజీ అధ్యక్షులు నారాయణ రెడ్డి, సభ్యులు మొగిలి మాల, జగదీష్, అమరేందర్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# విద్యార్థిని అదృశ్యం



**పటాన్ చెరు, మార్చి 4, (సిరి న్యూస్):** మండల పరిధి లోని చిట్కుల్ గ్రామ పంచాయతీ కు చెందిన ధీరజ (19) అనే డిగ్రీ కళాశాల విద్యార్థిని బుధవారం సాయంత్రం నుండి కనిపించకుండా పోయిందని ఆమె తండ్రి పోశెట్టి స్థానిక పోలీసులకు ఇచ్చిన పిర్యాదు లో పేర్కొన్నారు. తన కూతురు అయిన ధీరజ సంగారెడ్డి లోని తార డిగ్రీ కళాశాల లో మొదటి సంవత్సరం చదువు తుందని తెలిపారు. అయితే రోజూ మాదిరి ఈ రోజు కూడా ఉదయం 9.30 గంllలకు కాలెజికి వెళ్తున్న అని ఇంట్ల చెప్పి, ఇంటి నుండి వెళ్ళిందన్నారు. అయితే తిరిగి సాయంత్రం ఇంటికి రాకపోయే సరికి తండ్రి పోశెట్టి పోలీసుల కు పిర్యాదు చేశారు. వారు కాలేజీకి వెళ్లి విచారిస్తే ఈరోజు సాయంత్రం 4 గంటలకు కాలేజ్ నుండి వెళ్ళి పోయిందని వారు చెప్పారు. వెంటనే వారు చుట్టు ప్రక్కల వెతికినా, బంధువులను అడిగినా తన కూతురి గురించి ఎటువంటి సమాచారం దొరక లేదని పోలీసులు తెలిపారు. తమకు షేక్ ఫైజల్ అనే వ్యక్తి పై అనుమానం ఉన్నట్లు తండ్రి దరఖాస్తు లో పేర్కొన్నారు. ఇంట్లో నుండి వెళ్ళేటప్పుడు బ్లా కలర్ టాప్, బ్లూ కలర్ పైజామా వేసుకుందని తెలిపారు. ఆమె ఎత్తు 5. 4. వుంటుందన్నారు. చామన ఛాయ రంగు కలిగి వుంటుందన్నారు. అమ్మాయి దగర ఎటువంటి ఫోన్ లేదని వారు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.

## ముఖ గుర్తింపు హాజరుతో
# కూలీలకు ముప్పు తిప్పలు



**మునిపల్లి, మార్చి 4 (సిరి న్యూస్) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు ప్రవేశపెట్టిన ముఖ గుర్తింపు హాజరు విధానం ఇబ్బందులకు కారణమ వుతోంది. మునిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో సిగ్నల్ సదుపాయం సరిగా లేకపోవడంతో హాజరు నమోదు కోసం కూలీలు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది.పథకం అమలులో పారదర్శకత కోసం ఆధునాతన సాంకేతిక విధానంతో ఈ హాజరు వ్యవస్థను ప్రవేశపెట్టారు. పనికి వెళ్లగానే ఒకసారి, పని పూర్తయ్యాక మరోసారి హాజరు నమోదు తప్పనిసరి చేశారు.అయితే గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యల కారణంగా పని ప్రారంభానికి ముందు ఎండలో వేచి ఉండాల్సి వస్తోందని కూలీలు వాపోతున్నారు. పని ముగిసిన తర్వాత కూడా హాజరు నమోదు కోసం మళ్లీ గంటల తరబడి నిలబడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ గుర్తింపు హాజరు విధానాన్ని తొలగించి పాత విధానాన్ని తిరిగి అమలు చేయాలని కూలీలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# సొంత నిధులతో బోరు !



- పాత బోర్లకు మరమ్మత్తులు చేయించిన సర్పంచ్

**నార్సింగి, మార్చి 4 (సిరి న్యూస్) :** మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మహేందర్ సింగ్ ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఇతర నాయకులకు ఆదర్శంగా నిలుస్తూ, అభివృద్ధి పనుల్లో తనదైన ముద్ర వేస్తున్నారు. చిన్న వయసులోనే శంఖాపూర్ తాండా సర్పంచ్ గా గెలుపొందడమే కాకుండా, నార్సింగి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడి గానూ ఎన్నికయ్యారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాండా లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టారు. తాండా మొదటి వార్డులో తన స్వంత నిధులతో బోరు వేయించారు. అదేవిధంగా, చెడిపోయిన పాత బోరు మోటార్లను మరమ్మత్తు చేయించి నీటి లభ్యతను పెంచారు. ఈ సందర్భంగా యువ సర్పంచ్ మహేందర్ సింగ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన తాండా ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ తప్పకుండా నెర వేరుస్తానని తెలిపారు. వేసవిలో నీటి సమస్య లేకుండా ముందస్తు చర్యగా స్వంత నిధులతో బోరు వేయించడం తో పాటు పాత మోటార్ల కు మరమ్మత్తులు చేయించామని చెప్పారు. తాండా లో పంచాయతీ కార్యాలయ భవనం నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు ఇంకా చేపట్టాల్సి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పనులను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. వేసవి లో నీటి సమస్య తలెత్తకుండా స్వంత నిధులతో చర్యలు తీసుకున్న సర్పంచ్ మహేందర్ సింగ్ కు తాండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# చెడు పై మంచికి గెలుపుకు ప్రతీక హోలీ



**నార్సింగి, మార్చి 4 (సిరి న్యూస్) :** అన్ని పండుగలలో హోలీ పండుగకు ప్రత్యేక స్థానం ఉందని, చెడుపై మంచికి కలిగిన విజయాన్ని గుర్తుచేసుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బక్కన్నగారి సంపత్ రెడ్డి, నార్సింగి ఉప సర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. పురాణాల ప్రకారం పూర్వం లో హోలిక అనే రాక్షసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుండగా, ప్రజల ప్రార్థనలకు స్పందించిన దేవుడు హోలిక ను దహనం చేశాడని తెలిపారు. ఆనాడు చెడుపై మంచికి కలిగిన విజయాన్ని గుర్తుగా పండుగకు ఒక రోజు ముందు హోలికా దహనం చేసి, మరుసటి రోజు హోలీ పండుగను ఆనందోత్సవాల తో జరుపుకుంటారని వివరించారు. ఈ సందర్భంగా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం కాముని దహనం నిర్వహించారు. ఆనవాయితీ ప్రకారం మరుసటి రోజు హోలీ పండుగ జరుపుకుంటారు. అయితే ఈ ఏడాది కామ దహనం అనంతరం రోజు చంద్ర గ్రహణం ఉండడంతో పండుగను ఒక రోజు ఆలస్యంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచి యువకులు, మహిళలు పెద్ద ఎత్తున రంగుల పండుగ అయిన హోలీని సంబురం గా జరుపుకున్నారు. ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు. చిన్నవారు పెద్దల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా హోలీ వేడుకలు మండల కేంద్రంలో అంబరాన్ని అంటాయి.

# ఉపాధి పనులు ప్రారంభించిన సర్పంచ్



**కొల్చారం, మార్చి4, (సిరి న్యూస్)** కుల్చారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని గ్రామ సర్పంచ్ కన్నబోయిన సుజాత షేకులు ఉపసర్పంచ్ పెద్దల సత్యానారాయణ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మితో కలసి కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీ మాట్లాడుతూ గ్రామంలోని జాబ్ కార్డు లో పేరు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరియు ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి ఈ కేవైసీ ఉంటేనే ఉపాధి హామీ కూలీలకు తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు దూడి హరిత పెద్దల రామవ్వ ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సాయం.. రోడ్డుపై గుంతలు మాయం



**పటాన్ చెరు, మార్చి 4 (సిరి న్యూస్)':** రామ చంద్ర పురం పోలీసులు మరోసారి తమ త్యాగ నిరతిని చాటుకున్నారు. చందా నగర్ మెయిన్ రోడ్డు తో పాటు అమీన్ పూర్ వెళ్ళే రోడ్డు లో ఎన్నో ఏళ్లుగా పేరుకు పోయిన గుంతలు దగ్గరుండి జెసిబి తో బుధవా రం పూడ్చి వేయించారు. ట్రాఫిక్ ఎస్ ఐ రామన్న, ఏ ఎస్ ఐ మల్లయ్య లు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రయాణీకుల కష్టాలు తీర్చారు. వీరి చర్య తో గుంతల రోడ్డు కాస్త మాయం అయింది. పలువురు ప్రజలు వీరి చర్య ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# హోలి సంబురాలో కౌన్సిలర్ పులిమామడి మమత



**సదాశివపేట.మార్చి 4. (సిరిన్యూస్)** సదాశివపేట పట్టణంలోని పాతకేరిలో నిర్వహించిన హోలి వేడుకల్లో 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత తన వార్డు సభ్యులందరితో కలిసి ఉత్సాహంగా కోలాటంతో రంగుల పండుగను సంతోషంగా కేరింతల నడుమ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 12 వ వార్డు కౌన్సిలర్ పులి మామిడి మమత మాట్లాడుతూ నా యొక్క వార్డు ప్రజలందరూ ఎల్ల వేళలా సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మాధవి శశికళ, మాధవి, అరుణ, రాణి, అఖిల్, రాఘుం అనిల్, గుణాకర్, తాలెల్మ రాము, సోమ శంకర్, అఖిల్, మనోజ్, చిన్న పాల్గొన్నారు.

# తంపులూరులో ఘనంగా శివాలయ వార్షికోత్సవం



**టేక్మాల్ మార్చ్ 04: సిరి న్యూస్ :** మండల పరిధిలోని తలుపులూరు గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ నాలుగో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం విఘ్నేశ్వర పూజ అఖండ దీపారాధన కార్యక్రమాలు జరిపారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలందరూ పవిత్ర జలాలను తీసుకెళ్లి లింగాభిషేక, కార్యక్రమాల తోపాటు అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు పూజా కార్యక్రమాలకు విచ్చేసిన భక్త జనానికి అన్నదాన కార్యక్రమం భజన గీతాలతో శివాలయం మారుమరోగింది. ఇందులో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని భ్రమరాంబ మల్లికార్జున స్వామి కృపకు పాత్రులయ్యారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.